లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీ రంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైకదీపాంకురాం!
శ్రీ మన్మంద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియామ్.
శుద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీః సరస్వతీ ।
శ్రీలక్ష్మీ ర్వరలక్ష్మీ శ్చ ప్రసన్నా మమ సర్వదా ॥

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే దేవి ! నారాయణి నమోస్తు తే ॥
శ్రీవైభవ లక్ష్మ్యై నమః మంత్రపుష్పం సమర్పయామి.
(అక్షతలను దేవి పాదముల వద్ద ఉంచవలెను)

పునః పూజా

సరసిజనయనే సరోజహస్తే నళినదళాంశుక గంధ మాల్య శోభే
భగవతి హరివల్లభే మనోజ్ఞే త్రిభువన భూతికరి ప్రసీద మహ్యమ్
కర్పూర నీరాజనం - ఆచమనం - పునః పూజాం సమర్పయామి.
పూర్ణ ఫలప్రసాదం సమర్పయామి
(కొబ్బరికాయ ను పగులగొట్టి దేవి కి నైవేద్యం పెట్టవలెను.)

అష్టలక్ష్మీ స్తోత్రమ్



ఆదిలక్ష్మీ



1. ఆదిలక్ష్మీ స్తోత్రమ్

సుమనస వందిత సుందరి మాధవి చంద్ర సహోదరి హేమ మయే

మునిగణ మండిత మోక్షప్రదాయిని మంజుల భాషిణి వేదనుతే ।

పంకజ వాసిని దేవసుపూజిత సద్గుణ వర్షిణి శాంతియుతే!

జయజయ హే మధుసూధన కామిని ఆదిలక్ష్మి సదా పాలయ మామ్ ॥

ధాన్య లక్ష్మీ



2. ధాన్య లక్ష్మీ స్తోత్రమ్

అయి కలి కల్మష నాశని కామిని వైదికరూపిణి వేదమయే!

క్షీరసముద్భవ మంగళరూపిణి మంత్ర నివాసిని మంత్రనుతే ।

మంగళదాయిని అంబుజవాసిని దేవగణాశ్రిత పాదయుతే

జయజయ హే మధుసూధన కామిని ధాన్యలక్ష్మి సదా పాలయ మామ్ ॥

ధైర్య లక్ష్మీ



3. ధైర్య లక్ష్మీ స్తోత్రమ్

జయ వరవర్ణిని వైష్ణవి భార్గవి మంత్ర స్వరూపిణి మంత్రమయే!

సురగణపూజిత శీఘ్ర ఫలప్రద జ్ఞానవికాసిని శాస్త్రనుతే ।

భవభయ హారిణి పాపవిమోచని సాధుజనాశ్రిత పాదయుతే

జయజయ హే మధుసూధన కామిని ధైర్యలక్ష్మీ సదా పాలయ మామ్

గజ లక్ష్మీ



4. గజ లక్ష్మీ స్తోత్రమ్

జయ జయ దుర్గతి నాశిని కామిని సర్వఫలప్రద శాస్త్ర మయే
రథ గజ తురగ పదాతి సమావృత పరిజన మండిత లోకనుతే ।
హరి హర బ్రహ్మ సుపూజిత సేవిత తాప నివారిణి పాదయుతే
జయజయ హే మధుసూధన కామిని గజలక్ష్మి రూపేణ పాలయ మామ్ ॥

సంతాన లక్ష్మీ



5. సంతాన లక్ష్మీ స్తోత్రమ్

అయి ఖగవాహిని మోహిని చక్రిణి రాగవివర్ధిని జ్ఞానమయే

గుణగణ వారిధి లోకహితైషిణి స్వర సప్త భూషిత గాన నుతే।

సకల సురాసుర దేవమునీశ్వర మానవవందిత పాదయుతే

జయజయ హే మధుసూధన కామిని సంతానలక్ష్మి తూ పాలయ మామ్ ॥

విజయ లక్ష్మీ



6. విజయ లక్ష్మీ స్తోత్రమ్

జయ కమలాసని సద్గతి దాయిని జ్ఞానవికాసిని గానమయే

ఆనుధినమర్చిత కుంకుమ ధూసర భూషితవాసిత వాద్యనుతే ।

కనకధరాస్తుతి వైభవ వందిత శంకర దేశిక మాన్యపదే

జయజయ హే మధుసూధన కామిని విజయలక్ష్మి సదా పాలయ మామ్ ॥

విద్యా లక్ష్మీ



7. విద్యా లక్ష్మీ స్తోత్రమ్

ప్రణత సురేశ్వరి భారతి భార్గవి శోకవినాశిని రత్నమయే

మణిమయభూషిత కర్ణ విభూషణ శాంతిసమావృత హాస్యముఖే।

నవనిధి దాయిని కలిమల హారిణి కామిత ఫలప్రద హస్తయుతే

జయజయ హే మధుసూధన కామిని విద్యాలక్ష్మి సదా పాలయ మామ్ ॥

ధన లక్ష్మీ



8. ధన లక్ష్మీ స్తోత్రమ్

ధిమిధిమి ధింధిమి ధింధిమి ధింధిమి దుంధుభి నాద సుపూర్ణమయే

ఘుమఘుమ ఘుంఘుమ ఘుంఘుమ ఘుంఘుమ శంఖనినాద సువాద్యనుతే

వేద పురణేతిహాస సుపూజిత వైదిక మార్గ ప్రదర్శయుతే

జయజయ హే మధుసూధన కామిని ధనలక్ష్మి రూపేణ పాలయమామ్ ॥

కనక ధారా స్తోత్రం

అంగం హరేః పులకభూషణ మాశ్రయన్తీ భృంగాంగనేవ ముకుళాభరణం తమాలం ।
అంగీకృతాఖిల విభూతిరపాంగలీలా మాంగల్య దాస్తు మమమంగళ దేవతాయాః ॥ (1)
ముగ్ధా ముహిర్విదధతీ వదనే మురారేః ప్రేమత్రపాప్రణిహితాని గతాగతాని ।
మాలాదృశోర్మధుకరీవ మహోత్పలే యా సా మే శ్రియం దిశతు సాగర సంభవా యాః ॥ (2)
ఆమీలితాక్షమధిగమ్య ముదా ముకుందం ఆనందకందమనిమేషమనంగ తంత్రమ్।
ఆకేకరస్థితకనీనికపక్ష్మ నేత్రం భూత్యై భవేన్మమ భుజంగ శయాంగనా యాః ॥ (3)
బాహ్వన్తరే మధుజితః శ్రితకౌస్తుభే యా హారావలీవ హరి నీలమయీ విభాతి ।
కామప్రదా భగవతోపి కటాక్షమాలా కళ్యాణమావహతు మే కమలాలయా యాః ॥ (4)
కాలాంబుదాళి లలితోరశి కైటభారేః ధారాధరే స్ఫురతి యా తటిదంగనేవ।
మాతుఃసమస్తజగతాం మహనీయమూర్తిః భద్రాణి మే దిశతు భార్గవనందనా యాః ॥ (5)
ప్రాప్తం పదం ప్రథమతః ఖలు యత్ప్రభావాత్ మాంగల్యభాజి మధుమాథిని మన్మథేన।
మయ్యాపతేత్తదిహ మన్థరమీక్షణార్థం మందాలసం చ మకరాలయ కన్యకా యాః॥ (6)
విశ్వామరేంద్ర పద విభ్రమ దానదక్షం ఆనందహేతురధికం మురవిద్విషోపి ।
ఈషన్నిషీదతు మయి క్షణమీక్షణార్ధమ్ ఇందీవరోదర సహోదరమిందిరా యాః ॥ (7)
ఇష్టా విశిష్టమతయోపి యయా దయార్ద్ర ద్రుష్ట్యా త్రివిష్టపపదం సులభం లభంతే ।
ద్రుష్టిః ప్రహృష్ట కమలోదర దీప్తిరిష్టాం పుష్టిం కృషీష్ట మమ పుష్కర విష్టరా యాః ॥ (8)
దద్యాద్దయాను పవనో ద్రవిణాంబుధారాం అస్మిన్న కించన విహంగ శిశౌ విషణ్ణే ।
దుష్కర్మఘర్మమపనీయ చిరాయ దూరం నారాయణ ప్రణయనీ నయనాంబువాహః ॥ (9)
గీర్దేవతేతి గరుడధ్వజ సుందరీతి శాకంబరీతి శశిశేఖర వల్లభేతి ।
సృష్టి స్తితి ప్రళయ కేళిషు సంస్థితాయై తస్యై నమస్త్రిభువనైక గురోస్తరుణ్యై ॥ (10)
శ్రుత్యై నమోస్తు శుభకర్మ ఫలప్రసూత్యై రత్యై నమోస్తు రమణీయ గుణార్ణవాయై
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై ॥ (11)
నమోస్తు నాళీక నిభాననాయై నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై ।
నమోస్తు సోమామృత సోదరాయై నమోస్తు నారాయణ వల్లభాయై ॥ (12)
నమోస్తు హేమాంబుజ పీఠికాయై నమోస్తు భూమండల నాయికాయై ।
నమోస్తు దేవాది దయాపరాయై నమోస్తు శార్ఙ్గాయుధ వల్లభాయై ॥ (13)

నమోస్తు దేవ్యై భృగునందనాయై నమోస్తు విష్ణోరురసి స్థితాయై ।
నమోస్తు లక్ష్మ్యై కమలాలయాయై నమోస్తు దామోదర వల్లభాయై ॥ (14)
నమోస్తు కాంత్యై కమలేక్షణాయై నమోస్తు భూత్యై భువనప్రసూత్యై ।
నమోస్తు దేవాదిభిరర్చితాయై నమోస్తు నందాత్మజ వల్లభాయై ॥ (15)
సంపత్కరాణి సకలేంద్రియ నందనాని సామ్రాజ్య దానవిభవాని సరోరుహాక్షి ।
త్వద్వందనాని దురితా హరణోద్యతాని మామేవ మాతరనిశం కలయంతు మాన్యే ॥ (16)
యత్కటాక్ష సముపాసనా విధిః సేవకస్య సకలార్థ సంపదః ।
సంతనోతి వచనాంగ మానసైః త్వాం మురారిహృదయేశ్వరీం భజే ॥ (17)
సరసిజనిలయే సరోజహస్తే దవళతమాంశుక గంధమాల్యశోభే ।
భగవతి హరివల్లభే మనోజ్ఞే త్రిభువనభూతికరీ ప్రసీదమహ్యామ్ ॥ (18)
దిగ్ఘస్తిభిః కనక కుంభముఖావసృష్ట సర్వాహినీ విమలచారుజలాప్లుతాంగీమ్ ।
ప్రాతర్నమామి జగతాం జననీమశేష లోకాధినాథ గృహిణీమమృతాబ్ధి పుత్రీమ్ ॥ (19)
కమలే కమలాక్ష వల్లభే త్వం కరుణాపూర తరంగితైరపాంగైః ।
అవలోకయ మామకించనానాం ప్రథమం పాత్రమకృతిమం దయాయాః ॥ (20)
స్తువంతి యే స్తుతిభిరమీభిరన్వహం త్రయీమయీం త్రిభువనమాతరం రమామ్ ।
గుణాధికా గురుతుర భాగ్య భాగినః భవంతి తే భువి భుధ భావితాశయాః ॥ (21)

లక్ష్మీ స్తోత్రమ్

శ్రీమన్మహా లక్ష్మ్యై నమః

బ్రాహ్మీం చ వైష్ణవీ భద్రాం షడ్భుజాం చ చతుర్ముఖాం
త్రినేత్రాం చ త్రిశూలం చ పద్మచక్రగదాధరామ్.

పీతాంబరధరాం దేవీం నానాలంకారభూషితాం ।
తేజః పుఞ్జధరాం శ్రేష్ఠాం ధ్యాయే ద్బాలకుమారికామ్ ॥

ఓంకార లక్ష్మీ రూపేణ విష్ణోర్హృదయ మవ్యయమ్ ।
విష్ణుమానన్ద మధ్యస్థం హ్రీంకారబీజరూపిణీ ॥

ఓం క్లీం అమృతానన్దభద్రే సద్య ఆనన్దాయినీ ।

ఓం శ్రీం దైత్యభక్షరదాం శక్తిమాలినీ శత్రుమర్దినీ ॥

తేజఃప్రకాశినీ దేవీ వరదా శుభకారిణీ।
బ్రాహ్మీ చ వైష్ణవీ భద్రా, కాలికా రక్తశామ్భవీ ॥

ఆకార బ్రహ్మ రూపేణ ఓంకారం విష్ణుమవ్యయమ్ ।
సిద్ధిలక్ష్మి పరాలక్ష్మి లక్ష్య లక్ష్మి నమోస్తుతే ॥

సూర్య కోటి ప్రతీకాశం చన్ద్రకోటి సమప్రభమ్ ।
తన్మధ్యే నికరే సూక్ష్మం బ్రహ్మ రూప వ్యవస్థితమ్ ॥

ఓంకార పరమానన్దం క్రియతే సుఖ సమ్పదా ।
సర్వ మంగళ మాగళ్యే శివే సర్వార్థ సాధికే ॥

ప్రథమే త్ర్యంబకా గౌరీ, ద్వితీయే వైష్ణవీ తథా
తృతీయే కమలా ప్రోక్తా, చతుర్థే లోకసుందరీ
పంచమే విష్ణుపత్నీ చ, షష్ఠే చ వైష్ణవీ తథా.
సప్తమే చ వరారోహా, అష్టమే వరదాయినీ.
నవమే ఖడ్గత్రిశూలా దశమే దేవదేవతా ।
ఏకాదశే సిద్ధి లక్ష్మీ ద్వాదశే లలితాత్మకా ॥

ఏతత్స్తోత్రం పఠన్తస్త్వాం స్తువంతి భువి మానవాః।
సర్వోపద్రవముక్తాస్తే నాత్ర కార్యా విచారణా ॥

ఏకమాసం ద్విమాసం వా త్రిమాసం చ చతుర్థకం ।
పఞ్చమాసం చ షణ్మాసం త్రికాలం యః పఠేన్నరః ॥

బ్రాహ్మణాః క్లేశతో దుఃఖదరిద్రా భయపీడితాః ।
జన్మాన్తరర సహస్రేషు ముచ్యన్తే సర్వ క్లేశతః ॥

అలక్ష్మీర్లభతే లక్ష్మీ మపుత్రః పుత్రముత్తమమ్ ।
ధన్యం యశస్యమాయుష్యం వహ్ని చౌరభయేషు చ ॥

శాకినీభూతవేతాల సర్వవ్యాధినిపాతకే ।

రాజద్వారే మహాఘోరే సఙ్గ్రామే రిపు సఙ్కటే ॥

సభాస్థానే శ్మశానే చ కారాగేహారిబన్ధనే ।

అశేషభయసంప్రాప్తౌ సిద్ధిలక్ష్మీం జపేన్నరః ॥

ఈశ్వరేణ కృతం స్తోత్రం ప్రాణినాం హితకారణమ ।

స్తువంతి బ్రాహ్మణా నిత్యం దారిద్ర్యం న చ వర్ధతే ॥

యా శ్రీః పద్మవనే కదమ్బశిఖరే రాజగృహే కుఞ్జరే ।

శ్వేతే చాశ్వయుతే వృషే చ యుగలే యజ్ఞే చయూపస్థితే ।

శఙ్ఖే దేవకులే నరేన్ద్రభవనీ గఙ్గాతటే గోకులే

సా శ్రీస్తిష్ఠతు సర్వదా మమ గృహే భూయాత్సదా నిశ్చలా ॥

ఇతి శ్రీ బ్రహ్మాణ్డ పురాణే ఈశ్వర విష్ణు సంవాదే దారద్ర్య నాశనం సిద్ధిలక్ష్మీ స్తోత్రం సంపూర్ణం ॥



సర్వ దేవకృత లక్ష్మీ స్తోత్రం

క్షమస్వ భగవత్యంబ
క్షమా శీలే పరాత్పరే
శుద్ధ సత్వ స్వరూపేచ
కోపాది పరి వర్జితే
ఉపమే సత్వ సాధ్వీనాం
దేవీనాం దేవ పూజితే
త్వయా వినా జగత్సర్వం
మృత్యుతుల్యంచ నిష్ఫలం
సర్వ సంపత్స్వరూపత్వం
సంతుష్టా సర్వ రూపిణీం
రామేశ్వరి అధి దేవీత్వం
తత్కలాః సర్వ యోషితః
కైలాసే పార్వతీ త్వంచ
క్షీరోధే సింధు కన్యకా
స్వర్గేచ స్వర్గ లక్ష్మీస్త్వం
మర్త్య లక్ష్మీశ్చ భూతలే
వైకుంఠే చ మహాలక్ష్మీ
దేవ దేవీ సరస్వతీ
గంగాచ తులసీ త్వంచ
సావిత్రీ బ్రహ్మలోకగా
కృష్ణ ప్రాణాధి దేవీత్వం
గోలోకే రాధికా స్వయమ్
రాసే రాసేశ్వరీ త్వంచ
బృందా బృందావనే
కృష్ణ ప్రియా త్వం భాండీరే
చంద్రా చందన కాననే
విరజా చంపక వనే

శత శృంగేచ సుందరీ
పద్మావతీ పద్మవనే
మాలతీ మాలతీ వనే
కుందదంతా కుందవనే
సుశీలా కేతకీ వనే
కదంబ మాలాత్వం దేవీ
కదంబ కాననేపిచ
రాజ్య లక్ష్మీ రాజగేహే
గృహలక్ష్మీ ర్గృహే గృహే
ఇత్యుక్త్వా దేవతా స్సర్వే
మునయో మనవస్తథా
రురుద్ధుర్నమ్ర వదనా
శష్క కంఠో తాలుకాః
ఇతి లక్ష్మీ స్తవం పుణ్యం
సర్వదేవైః కృతం శుభమ్
యః పఠేత్ప్రాతు రుత్థాయ
సవైసర్వం లభే ద్ధ్రువమ్
అభార్యో లభతే భార్యాం
వినీతాం వసుతాం సతీమ్
సుశీలాం సుందరీం రమ్యాం
అతి సుప్రియ వాదినీమ్
పుత్ర పౌత్రవతీం శుద్ధాం
కులజాం కోమలాం వరామ్
అపుత్రో లభతే పుత్రం
వైష్ణవం చిరంజీవినం
పరమైశ్వర్య యుక్తంచ
విద్యావంతం యశస్వినమ్
భ్రష్టరాజ్యో లభేద్రాజ్యం
భష్టశ్రీ లభతే శ్రియమ్



హత బంధుర్లభేబంధుః
ధన భ్రష్టో ధనం లభేత్
కీర్తి హీనో లభేత్ కీర్తిం
ప్రతిష్టాంచ లభేద్ధ్రువమ్
సర్వ సర్వ మంగళదం స్తోత్రం
శోక సంతాప నాశనమ్
హర్షానందకరం శశ్వత్
ధర్మ మోక్ష సుహృత్ప్రదమ్

ప్రదక్షిణ నమస్కారాః

యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే ॥

పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాప సంభవః।
పాహిమాం కృపయా దేవి శరణాగతవత్సలే ॥

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ।
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వరి !

నమస్తే లోకజనని నమస్తే వి ష్ణువల్లభే!
పాహిమాం భక్తవరదే శ్రీ వైభవ లక్ష్మీ ర్నమోనమః.

శ్రీవైభవ లక్ష్మ్యై నమః ఆత్మ ప్రదక్షిణా నమస్కారాన్ సమర్పయామి.

(అని చెప్పి అయిదు సార్లు ప్రదక్షిణ చేసి అమ్మవారికి అక్షతలను, పుష్పాలను సమర్పించి సాష్టాంగ దండ ప్రణామం కావించాలి)

పూజాసమర్పణమ్ *(అరచేతిలో జలం ఉంచుకొని)*

యస్త స్మృత్యా చ నమోక్త్యా తపః పూజాక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే త్యమచ్యుతమ్ ॥

మంత్ర హీనం క్రియా హీనం భక్తి హీనం హరి ప్రియే।
యత్కృతంతు మయా దేవి పరిపూర్ణం తదస్తు తే॥
(అని చెప్పి పళ్ళెంలో నీళ్ల ను వదలాలి).

అనేన యథాశక్తి పూజనేన లక్ష్మీ నారాయణ ప్రసాద సిద్ధిరస్తు –

శ్రీ వైభవలక్ష్మీ ప్రసాద ప్రాప్తిరస్తు -తుష్టి రస్తు
శాంతి రస్తు - పుష్టి రస్తు - శ్రీ రస్తు - శుభమస్తు.

-పూజా విధానం సంపూర్ణమ్.

వైభవలక్ష్మీ వర్ణన:

ప్రకృతి మాత, జగన్మాత, ఆదిలక్ష్మీ, మహామాత, బ్రహ్మాది, దేవతలచే పూజింప బడుచున్నది. వికసిత పద్మాసనయై, తనపై రెండు హస్తముల లో మనోహరమైన ఎర్రని తామరపుష్పాలను ధరించినది. అధోభాగమున గల రెండు హస్తములలో ఒక హస్తమున ధనము, మరో హస్తమున అభయముద్రా కలిగియున్నది. అట్టి వైభవ లక్ష్మికి నమస్కరిస్తున్నాను.

సర్వలోకరక్షణీ, సర్వజ్ఞానప్రదాయినీ, సకల సంపద్ప్రదాయినీ, సద్బుద్ధి ప్రదాయినీ, మంత్ర సిద్ధి ప్రదాయినీ, యోగశక్తి ప్రదాయినీ, దయామయీ, విష్ణు వక్షఃస్థల స్థాయినీ, ఆయిన శ్రీ వైభవలక్ష్మీ కి నమస్కరిస్తున్నాను.

శ్రద్ధాభక్తులకు ప్రతీకగా రెండు గజేంద్రాలచే అభిషిక్త యగుచున్న వైభవలక్ష్మీ కి నమస్కరిస్తున్నాను.

శ్రీ హరి హృదయ నివయసినీ, క్షీరసముద్రరాజతనయా, శ్రీరంగధామేశ్వరీ, సహస్రకోటిద్యుల్లతా సమతేజస్వినీ, శ్వేతవస్త్రధారిణీ, శ్వేతపుష్పాలంకృత సద్గుణా అయిన భాగ్యలక్ష్మీకి శతకోటి వందనాలు అర్పిస్తున్నాను.

శ్రీ వైభవలక్ష్మీ వ్రత కథ

పూర్వం ఒకప్పుడు కైలాసం లో పార్వతీ దేవి పరమేశ్వరుడిని చూసి ప్రాణ నాధా! భూలోకంలో మానవులందరూ ధనార్జనకోసం ఎడతెరిపిలేని శ్రమను అనుభవిస్తూ ఉన్నారు. అయినా వారిలో అతికొద్దిమంది మాత్రమే ఐశ్వర్యవంతులు కావడానికి అత్యధిక సంఖ్యాకులు దరిద్రులుగానే బాసించటానికి గల కారణమేమిటని అడుగగా సర్వేశ్వరుడు చిరునవ్వు నవ్వి, దేవీ, సర్వమూ వైభవ లక్ష్మీ దేవి దయను బట్టే ఉంటుంది. సమస్త సిరి సంపదలకు, ధన ధాన్యాలకు ఆవిడే అధిదేవతా కాబట్టి ఎవరైతే ఈసత్యాన్ని గుర్తించి ఆ ఐశ్వర్య లక్ష్మీ యందు అంతులేని భక్తి కలిగి సదా ఆమెను ఆరాధించుకుంటారో, ఆవైభవ లక్ష్మీ యొక్క వ్రతాన్ని ఆచరిస్తుంటారో, వారిపట్ల మాత్రమే ఆ తల్లియొక్క అపార కృపాకటాక్షాలు ప్రసరింపబడతాయి. అలా ఆమె దయకు పాత్రులైనవాళ్ళు మాత్రమే తమ కృషిలో విజయులై అఖండ వైభవాలను సాధిం చగలుగుతారు. ఎవరైతే ఆమెను తృణీకరించి ఆమె అనుగ్రహాన్ని విస్మరించి, అంతా తమ స్వయం కృషియేనని విర్రవీగుతారో, ఎవరైతే శ్రీ వైభవ లక్ష్మీ స్వరూపమైన ధనాన్ని



ఈసడించుతారో, వాళ్ళేనాటికీ ధనవంతులు కాలేరు. వారి కష్టమంతా కూడా మురికిగుంటలో పోసిన పన్నీరు వలే వృధా అయిపోతుంది. కాబట్టి ఎవరైతే ధనవంతులు కావాలనుకుంటారో వాళ్లు అవశ్యం ఆ వైభవ లక్ష్మీని ఆరాధించాలి. ఆమె వ్రతాన్ని ఆచరించాలి. అప్పుడే ఆమె కరుణకు పాత్రులై అఖండ సిరిసంపదలతో రాజ వైభవాలతో తుల తూగుతారు అని చెప్పాడు.

అది విని పార్వతి, ప్రభూ! ఆవైభవ లక్ష్మీఎవరు? ఆమె చరిత్ర ఏమిటి? మహాత్మ్యమేమిటి? వివరంగా శెలవీయ వలసిందీ అని వేడగా కరుణేంద్ర శేఖరుడు తిరిగి ఇలా చెప్పసాగాడు. దేవీ, అత్యంత పుణ్యదాయకమైన శ్రీ వైభవ లక్ష్మీ చరిత్రాన్ని శ్రద్ధగా విను.

శ్రీ వైభవ లక్ష్మీ ప్రాదుర్భావం

పూర్వమొకప్పుడు భృగుమహర్షి ఆ పరాశక్తి కోసం తపించాడు. అందుకు మెచ్చిన ఆయవ్వ ఆ మునికి తోచి ఏం కావలో కోరుకొమ్మంది. భృగు ఆమెకు నమస్కారములను సమర్పించి, తల్లీ, ఈ ప్రపంచం మొత్తం మూడు ముఖ్యావసరాలపై నడుస్తోంది. శక్తి, యుక్తి, భుక్తి. మహామాయవైన నీ శక్తి, కళ, పార్వతియై శివ అర్ధాంగిగా సేవింపబడుతోంది. నీ విద్యా కళ చదువుల తల్లి యైన సరస్వతియై యుక్తి యుక్తంగా శ్రష్టయైన బ్రహ్మతో మసలుతూ ఉంది. ఇక స్తితి కారకమైన నీ యొక్క, వైభవ కళను, నా కుమార్తెగా అనుగ్రహించు, అని కోరాడు. తథాస్తు, అంది, ఆ తల్లి. తత్ఫలంగానే పరాశక్తి యొక్క, సంపత్కళ, భృగువు కు వైభవ లక్ష్మి గా అవతరించింది. భృగువు ఆమెను విష్ణువు కిచ్చి పెళ్లి చేసాడు. శ్రీవారి కోరిక మీద ఆ భార్గవీ దేవి దేవతలందరికీ, ఎనలేని వైభవాలను సంతరించి, స్వర్గలక్ష్మీ గా వాసికెక్కింది. కాని, ఐశర్య, ఇంద్రుడు చేసిన ఒకానొక్క దోషానికి గాను, దూర్వాసుడిచ్చిన శాపకారణంగా, ఆ వైభవలక్ష్మి సాగరగతం అయిపోయింది.

పాల సంద్రం నుండి శ్రీ వైభవ లక్ష్మీ పునరావిర్భావం:

ఇంద్రుడు దరిద్ర పీడితుడై, విష్ణువు ని ఆశ్రయించాడు. భార్యా విరహతప్తుడైన విష్ణువు కూడా తగు రీతిని ఆలోచించి లక్ష్మీ మయమైన క్షీరసాగరాన్ని మధించడం వల్లనే పునః లక్ష్మీ కలుగుతుందని చెప్పాడు. ఆకారణంగా, దేవాసురులు మందరగిరిని కవ్వంగానూ, వాసుకి అనే మహాసర్పమును కవ్వపు త్రాటిగాను మార్చి, క్షీరసాగరాన్ని మధించగా, వైభవలక్ష్మీ పునః ఆ సముద్రం నించి ఆవిర్భవించి, లోకాలను కరుణించింది. ఆసమయంలో ఇంద్రాదులు చేసిన ప్రార్దనను మన్నించి ఆ తల్లి ఎనిమిది మూర్తులుగా

భాసించింది. ఆ ఎనిమిది మూర్తులే అష్టలక్ష్మీ దేవుళ్లు. ఆదిలక్ష్మి, ధాన్య లక్ష్మి, వీర లక్ష్మి, గజ లక్ష్మి, సంతాన లక్ష్మి, విజయ లక్ష్మి, విద్యా లక్ష్మి, ధన లక్ష్మి. ఈ ఎనిమిది మూర్తులలోనూ సర్వశ్రేష్ఠమైనదే ధనలక్ష్మీ దేవి.ఆమెనే ఐశ్వర్య లక్ష్మి, వైభవ లక్ష్మి, అనే పేర్లతో కూడా పిలుస్తుంటారు. అన్నాళ్ళు భార్గవి గా పేరొందిన ఆమె క్షీరసాగర మదనానంతరం, క్షీర సముద్ర రాజతనయగా, కూడా పేరుపొందింది. వైభవ లక్ష్మీ కొల్హాపూర్ లో వుంది. సర్వ ఐశ్వర్యప్రదాయిని అయిన ఈ తల్లి మహా అభిమాని. ఆమె యందు రవ్వంత అపచారము జరిగినా మన్నించదు. అందుకో ఉదాహరణ:

పూర్వము త్రిమూర్తులలో ఎవరు సాత్వికులో పరీక్షించేందుకు ఋషులందరూ కలసి లక్ష్మీ దేవి తండ్రి అయిన భృగువు ను నిర్దేశించారు. తత్కారణంగా భృగువు ముందుగా సత్యలోకానికి, తరువాత కైలాసానికి వెళ్లి శివ బ్రహ్మ లిద్దరినీ తిరస్కరించి, వారిని శపించి, చివరగా వైకుంఠానికి చేరాడు. ఇక్కడ లక్ష్మీ నారాయణులిద్దరూ పాచికలాటలో ఉండిపోయి, భృగువును గమనించలేదు. ఆహ్వానించనూ లేదు. అందుకా ఋషి కోపించాడు. ఆ రమా మాధవులిద్దరూ, తనకు, కూతురు, అల్లుడు కావటం వల్లన, మరింత ఆగ్రహించి, విష్ణవు యొక్క వక్షఃస్థలాన్ని తన్నాడు. అయినా విష్ణువు కోపించకుండా అతి శాంతంగా భృగువును ఆరాధించి, ఆయనను శాంతపరిచాడు. కానీ అందునిమిత్తమై అమ్మవారు మాత్రం అలిగింది. తన నివాస స్థానమైన విష్ణువు వక్షఃస్థలాన్ని తన్నిన భృగువు మీదా, ఆ భృగువును శిక్షించకుండా వదిలిన శ్రీ హరి మీద కూడా, అలిగి వైకుంఠాన్ని వదిలి పెట్టి వెళ్ళిపోయినది. స్వీయాభిమానం కోసం భర్త అయినా సరే, వదులుకోగలదా తల్లి అలాగని భక్తుడ్ని మాత్రం వదలదు సుమా! భక్తులంతా ఆమె బిడ్డలే కదా! బిడ్డల దోషాన్ని తల్లి క్షమిస్తుంది. ఆవిధంగా వైకుంఠాన్ని వదలి, భూలోకంలో తనను ఆరాధించే భక్తకోటిని ఉద్ధరించేందుకై కోల్హాపురం వేంచేసింది.

షీల, సుశీల, గుణశీల, విశాల ల కథ:

పార్వతి భక్తసులభ, అత్యంత కరుణామయి అయిన ఆతల్లి లీలలు ఎన్ని చెప్పినా తనివి తీరవు.

ఉదాహరణ:

చాలాకాలం పూర్వం, ప్రతిష్ఠానపురం లో షీల, సుశీల, గుణశీల, విశాల అనే నలుగురు అక్కాచెళ్ళెళ్ళు ఉండేవారు. శ్రీ వైభవ లక్ష్మీ భక్తులైన ఆ నలుగురూ కన్యలకు ఉన్నఊరిలోనే ఉన్నత వంశ సంజాతులైన నలుగురు యువకులతో వివాహాలు జరిగాయి. ఆ పిల్లల అదృష్టమా అన్నట్టు వారి భర్తలు నలుగురూ కూడా వివిధ వృత్తుల ద్వారా చక్కని సంపాదనలు కలిగి, ఆస్థి పరులై, ఆరోగ్యవంతులై,

విరాజిల్లేవారు. కానీ, రాను రాను వారిలో అహంకారం తలెత్తింది. దైవ చింతన తగ్గింది. శ్రీ వైభవ లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని విస్మరించి, అంతా తమ ప్రయోజకత్వమే అని అనుకున్నారు. మహా పండితుడైన షీల భర్తకు, తన పాండిత్యం వల్లనే, ప్రపంచం తనని గౌరవిస్తోందనే గర్వం కలిగింది. ఇందులో లక్ష్మీ దయ ఏముంది? నా నోటిలో విద్య ఉంది, ఇంత గొప్పవాడినైన నాకు డబ్బులిచ్చి, సన్మానించక ఏం చేస్తారు? అని భావించాడు. అలా అని అందరినీ నిర్లక్ష్యం చేయసాగాడు. ఎంతటి ధనవంతులైనా బలవంతులైనా, తన విద్య ముందు బలాదూరే అన్నాడు. అందుకు అలిగింది వైభవ లక్ష్మి. అతనికి, గుణపాఠం చెప్పదలిచింది. అంతటితో అతని సంపాదన పడిపోయింది. అతని పాండిత్యానికి విలువ లేకుండా పోయింది. సంపాదించినదంతా ఖర్చయిపోయి, చిరిగిన వస్త్రాలతో మిగిలాడు అతను. అతడి దరిద్రం, అతడిని సమాజానికి దూరంగా నెట్టివేసింది. అతని సంసారం మొత్తం ఆకలి దప్పులతో అల్లాడిపోసాగింది.

రాజా ఆస్థానంలో ఉప దళపతిగా ఉండే సుశీల భర్త ఒకానొక యుద్ధంలో అపూర్వ విజయం సాధించి రాజు చేత గౌరవించబడి, అహంకరించి, తన బలం ముందు ప్రపంచమంతా దాసోహమేనని విర్రవీగాడు. తన ధనార్జనకీ తన బలమే కారణమనుకున్నాడు. అందులో ధనలక్ష్మీ ప్రమేయం ఏమీ లేదన్నాడు. అందుకు ఇనిసిందా ఐశ్వర్య లక్ష్మీ. అమ్మవారి దయ తప్పగానే అతడిలో సద్బుద్ధి నశించి దుర్బుద్ధి ఏర్పడింది. ఒకానొక గొప్ప ధనవంతుడితో విరోధానికి దిగాడు. తాను కోరిన ధనమివ్వక   పోతే, అతగాడిని నాశనం చేస్తానని అన్నాడు. అందుకు భయపడిన ఆ ధనికుడు మహారాజుని ఆశ్రయించి సుశీల భర్త మీద మరిన్ని లేనిపోని విషయాలుకూడా నూరిపోసి, తనను కాపాడమన్నాడు. రాజు వెంటనే తన సేనల్ని పంపి, సుశీల భర్తను బందించి తెమ్మన్నాడు. ఆ రాజ భటులతో సుశీల భర్త ఎంత దెబ్బలాడినా గెలవలేక పోయాడు. ఎంత బలవంతుడైతే ఏమి లాభం? అనేకమంది సైనికుల మధ్య ఇతడు ఒంటరే కదా! పైగా దైవ కృప, తప్పిన మనిషి న్యాయస్థానంలో రాజు అతనిని విచారించి, అతని ఆస్తి పాస్తులన్నింటినీ, స్వాధీనం చేసుకున్నాడు. చెరసాలలో బంధించాడు. ఈ విధంగా, సుశీల కాపురం కష్టాల పాలయ్యింది.

వ్యాపారస్తుడైన గుణశీల భర్త దైవానుగ్రహం కన్నా, తన తెలివితేటలే వ్యాపారంలో ముఖ్యమని తన పెట్టుబడి తో, మాటకారి తనంతో, సంపాదించినంతా దైవానుగ్రహం అనుకోవటం మూర్ఖత్వం అని భావించాడు. అదాది దైవారాధనను వగైరాలు మానివేశాడు. అతని తల పొగరు వల్ల, సాటి వ్యాపారస్తులు

సహకరించడం మానివేశారు. వినియోగదారులు సరుకులు కొనడం తగ్గించారు. క్రమక్రమంగా, అతని కుటుంబం, దరిద్రంలో మునిగిపోయింది.

ఇక కడగొట్టుదైన విశాల పెనిమిటి చాలా మంచి వాడే గానీ, అధిక సంపాదన వలన స్నేహాలు పెరిగాయి. అందునా చెడు స్నేహాలు మరిగాడు. కష్టపడి సంపాదించినదాంతో సుఖపడాలే గానీ, పూజలు, వ్రతాలు అంటూ వృధా ఖర్చు చేయటం దేనికని అనుకున్నాడు. అందువల్ల, చెడు మిత్రులతో కలిసి దుర్వ్యసనాల పాలయ్యాడు. మద్యపానం, వ్యభిచారం, జూదం, మొదలైన వాటిలో కూరుకుని పోయాడు. కణకణంగా సంపాదిస్తే కలిమి కలుగుతుంది గానీ క్షణక్షణం ఇలా ఖర్చుపెడితే ఖజానాలైనా నిలువవుకదా! ఆకారణంగానే అతను దరిద్రుడు అయిపోయాడు. వ్యసనపరంగా అప్పులపాలై పోయాడు. ఋణదాతలపీడ, పేదరికం బాధ, వదులుకోలేని వ్యసనాలతో దుర్మార్గుడై, భార్యయైన విశాలని చీటికీ మాటికీ హింసిస్తూ ఉండేవాడు.

అయినా ఆ నలుగురు అక్కచెల్లెల్లు మాత్రం ఏదోనాటికి, ఆజగన్మాత అయిన శ్రీ వైభవ లక్ష్మీ తమను అనుగ్రహిస్తుందనీ, తమ భర్తలను మంచి దారిలో పెట్టి, తమ పూర్వ వైభవాలను తమకు ప్రసాదిస్తుందనీ, నమ్మేవారు. తాము పస్తులు పడినా పరవాలేదు. తమ బిడ్డలకైనా రవ్వంత ఆహారాన్ని ప్రసాదించమని, పదే పదే ఆలక్ష్మీ దేవి ని ప్రార్ధించేవారు.

లలిత లలిత కరుణా కలిత కదా! ఆ లక్ష్మీ దేవి ఆ అక్కచెల్లెల్ల మొరలు ఆలకించింది. అయితే, ఇంత అవ్యాగానుగ్రహం వల్ల, తల్లి అయినా వీళ్ళని నిర్వ్యాదంగా ప్రసాదించదు కదా! అందుకే, ఒకానొకనాడు, ఆ నలుగురు సోదరీమణులు కలిసి, తనను ప్రార్ధిస్తున్న శుభసందర్భంలో, ఆ ధనలక్ష్మీ దేవి ఒక వృద్ధ స్త్రీ రూపంలో వచ్చి వారిని పలుకరించి, ఇలా చెప్పసాగింది. వైభవ లక్ష్మీ వ్రతం చేయండి. పిల్లలూ, మీ భక్తి ప్రవర్తనలు చూస్తుంటే, నాకు చాలా ఆనందంగా ఉంది. ఏ వైభవ లక్ష్మీ అనుగ్రహానికై మీరింత విపరీతంగా, ఆవేదన పడుతున్నారో, ఆ వైభవ లక్ష్మీ ప్రసాదం అతి త్వరితంగా సిద్ధించే మార్గం చెపుతాను. తక్షణమే మీ అక్కాచెల్లెల్లు నలుగురూ మీ మీ ఇళ్లల్లో, శ్రీ వైభవ లక్ష్మీ వ్రతం చేయండి. అవ్వ చెప్పిందంతా విన్న అక్కాచెల్లెల్లు అత్యంత, ఆనంద, హృదయులై, అయితే అవ్వా! ఇంతకు ఈ వ్రతమును ఎలా చేయాలి? ప్రస్తుతం మేము అత్యంత దరిద్రంలో ఉన్నాం కదా. ఆ వ్రతానికి ఎంత ఖర్చు అవుతుంది? అని ప్రశ్నించారు. అందుకా వృద్ధస్వరూపిణి అయిన ఆ ధనలక్ష్మీ దేవి దయాపూరితమైన దరహాసం చేస్తూ ఇలా చెప్పింది. అమ్మవారు స్వయంగా చెప్పిన శ్రీ వైభవ లక్ష్మీ వ్రత విధానం. ఇదేమీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాదు. ఎప్పుడైనా సరే, నాలుగు లేక, ఎనిమిది లేక, తొమ్మిది లేక, పదకొండు నుండి ఇరువైఒక

గురువారాలు కానీ, శుక్రవారాలు కానీ ఆచరించాలి. ఈ వ్రతాన్ని గురువారాలు చేసే వాళ్ళు తాము మ్రొక్కినన్ని వారాలు చేసి, ఆఖరి గురువారం నాటి మరునాడు వచ్చే శుక్రవారం నాడు ఉద్యాపన చేసుకోవాలి. శుక్రవారాలు చేసుకొనే వాళ్లు ఆఖరి శుక్రవారం నాడే ఉద్యాపన కూడా చేసుకోవాలి. ముందస్తుగా మీకు తోచిన గురువారం నాడు గానీ, శుక్రవారం నాడు గానీ ఉదయమే, స్నానకృత్యాలు తీర్చుకుని, ఇంటిని శుచిసుభ్రాలతో తీర్చి దిద్దుకుని, తలంటు పోసుకొని, అమ్మా! వైభవ లక్ష్మీ! తల్లీ! ఈ రోజు మొదలు ఇన్ని గురువారాలు పాటు లేదా ఇన్ని శుక్రవారాలు పాటు నేను ఈ వ్రతాన్ని ఆచరిస్తాను. నాకు తగిన శక్తిని ప్రసాదించు. నేను చేసే ఈ వ్రతం తో సంతృప్తురాలై, నా వాంఛల్ని నెరవేర్చు అని నమస్కరించుకోవాలి. ఆ రోజంతా ఉపవాసం ఉండి, ఆ సాయంత్రం సూర్యాస్తమయం తరువాత పూజ చేయాలి. ఈవ్రతానికి ఖర్చుకన్నా, శుచి, శుభ్రతలు సదాచార మారనం చాలా ముఖ్యం. -------- అని ఆ వైభవ లక్ష్మీ దేవి యే స్వయంగా చెప్పింది. అంటే ఏ ఇంటిలో వారైతే అతిథి అభ్యాగతులకు దాసులవలే నుండి, వారి పాదాలు కడిగి ఆ తీర్థం శిరస్సు న చల్లుకుని తమకన్నా ముందుగా వారికి భోజనాలను ఏర్పరిచి తదనంతర శయ్య, పాదసేవాదులు చేస్తుంటారో ఏ ఇంట పితృదేవతలు, దేవతలు సదా రక్షింపబడుతూ ఉంటారో, ఏ ఇంట అసత్యం పలుకరో, ఏ ఇంట గో పోషణం. గో పూజ జరుపుతుంటారో, ఏ ఇంట ధాన్యం దానం జరుగుతుందో, లేదా దానం చేసేటంత సమృద్ధిగా ఉంటుందో, ఏ ఇంటిలోని వారు పరులపట్ల శత్రుభావం లేకుండా వుంటారో, ఏ ఇంటి ఇల్లాలు నిరాడంబరియై, నిత్య సంతోషంగా ఉంటుందో, ఆ యా ఇళ్ళల్లో నేను సుస్థిరినై ఉంటాను అని అర్థం. కాబట్టి, సదాచారాన్ని, సౌశీల్యాన్ని పాటించాలి. ఇక పూజ ప్రారంభించవల్సిన సాయంత్రం సూర్యాస్తమయం తరువాత తూర్పు లేదా ఈశాన్య దిశలో శుభ్రం గా అలికి, పంచవర్ణాలతో గానీ, లేదా బియ్యపు పిండితో గానీ, అష్టదళపద్మాలు మొదలైన ముగ్గులు పెట్టి, వాటిమీద నూతన వస్త్రం చతురస్రం గా పరిచి, ఆ వస్త్రం మీద తగినన్ని బియ్యం పోసి, చతురస్రం గా నిలిపి, దానిమీద బంగారు, వెండి, రాగి, చెంబుని కలశంగా అమర్చి అందులో నాలుగువైపులా నాలుగు తమలపాకులు గానీ, నాలుగు మామిడి రొబ్బలుగానీ ఉంచాలి. వాటిమీద ఒక కొబ్బరికాయను, దానిమీద ఒక రవికల గుడ్డను ఏర్పరిచి, ఆ మీదట, ఒక ఎర్రని పువ్వుని పాత్రలో ఉంచి, అందులో ఒక బంగారు లేదా వెండి నగను ఉంచాలి. అందుకు కుడా శక్తి లేని వారు ఆ సమయానికి చెలామణికలో ఉన్న రూపాయి కాసు అయినా ఉంచాలి. నేతితో దీపాన్ని వెలిగించి, అగరువత్తులతో ధూపం వేయాలి. అమ్మాయిలూ, అమ్మవారికి లక్ష్మీ గణపతి అన్నా, శ్రీచక్రమన్నా చాలా ఇష్టం. కాబట్టి, ముందుగా లక్ష్మీ గణపతిని, శ్రీ చక్రాన్ని, పూజించి, అనంతరమే, వైభవలక్ష్మీని అర్చించాలి. పూజలో తీపి ప్రదార్థాన్ని నివేదనం చేయాలి. అన్నట్లు, ఈ పూజలో వెండి, బంగారం లేని పక్షంలో పసుపు కొమ్ములుంచి

పూజించవచ్చును. ఈ పూజలో తీపి ప్రదార్థాలు చేయలేని వాళ్ళు బెల్లం, పటికబెల్లం, పంచదార, నివేదించవచ్చును. ఏదైనా నలుగురికి పంచగలగాలి. పూజానంతరం బంగారు, వెండి, రూపాయి నాణాన్ని భద్ర పరచాలి. కలశంలోని నీళ్ళను సంతానాన్ని కోరే వారు మామిడి చెట్టు మొదలులోనూ, సౌభాగ్యాన్ని కోరే వారు తులసి చెట్టు మొదలులోనూ, అనుకూల దాంపత్యాది శ్రేయాన్ని కోరేవారు మల్లె మొదలైన మంచి పూల చెట్టు మొదలులోనూ, పోయాలి. కేవలం ధనాకాంక్ష లైన వాళ్ళు ఆ నీటిని తాము మాత్రమే స్వీకరించాలి. మండపం మీద బియ్యాన్ని పక్షులకు వెయ్యాలి. ఇలా ఈ వ్రతాన్ని ఆచరించటం ద్వారా నిరుద్యోగులు ఉద్యోగులు ఔతారు. అవివాహితులకు వివాహం జరుగుతుంది. దరిద్రులు ధనవంతులు ఔతారు. ఏ ఏ కోరికలు అంటే ఆయా కోరికలు నెరవేరతాయి అని ముగించిందా వృద్ధమాత.

తక్షణమే యా అక్కాచెల్లెల్లు నలుగురు వారి వారి తాహతులని బట్టి 4, 8, 11, 21 వారాల పాటు ఈ వ్రతాలని మ్రొక్కుకున్నారు. ఆమరుసటి శుక్రవారమే వ్రతం ఆరంభించారు. నలుగురు కడుపేదవాళ్ళై ఉండటం వలన నలుగురు కూడా రాగి కలశాలనే వాడారు. అందరికన్నా అధిక దరిద్రురాలైన షీల అందులో రాగి నాణాన్ని వేసి పూజించింది. సుశీల రూపాయి నాణాన్ని వేసి పూజించింది. గుణశీల తన ఇంటనున్న వెండి నాణాన్ని వైభవలక్ష్మి గా భావించి పూజించింది. కడగొట్టుదైన విశాల తన ముక్కుపుడకను తీసివేసి, అదే ధనలక్ష్మీ గా ఆరాధించింది. ఎవరు ఏఏ రూపాలలో ఆరాధించినా, వారి హృదయం లో గల భక్తి భావాలనే ప్రధానంగా స్వీకరంచే తల్లి ఆ వైభవ లక్ష్మి. వాళ్ళందరినీ సమానంగానే కరుణించింది. షీల భర్త యొక్క పాండిత్యం గుర్తింపబడి, పునః అతనికి గౌరవాలు లభించాయి. తద్వారా వాళ్ళు ఉన్నతులయ్యారు. సుశీల ఆచరించిన వ్రత ఫలితంగా వారి రాజ్యానికో కృత్రిమ యుద్ధం ఏర్పడింది. ఆ యుద్ధం నిమిత్తం అంతకు పూర్వమే లబ్ధప్రతిష్ఠుడైన సుశీల భర్తను విడుదల చేసి, అతనినే ఉపదళాధిపతిగా నియమించి యుద్ధానికి పంపక తప్పలేదు ఆ రాజుకి. ఆయుద్ధంలో అమ్మవారి దయవల్ల సుశీల భర్త విజయం సాధించడంతో అతని గత నేరాలన్నిటినీ మన్నించ బడి దళపతిగా నియమింపబడ్డాడు. అంతతో, సుశీల కుటుంబం బయట పడింది. ఆకస్మికంగా ఏర్పడిన వ్యాపారంలోని మార్పుల వలన కొన్ని ప్రత్యేకమైన దినుసుల ఎగుమతి, దిగుమతుల విషయంలో గుణశీల భర్త అయిన వ్యాపారి వెలుగులోనికి వచ్చాడు. ఇతర వ్యాపారస్తులందరు అతనినే ఆశ్రయించారు. సహజంగానే, వ్యాపారి యైన గుణశీల భర్త ఆ అవకాశాన్ని వినియోగించుకున్నాడు. తద్వారా వారి కుటుంబం పూర్వ వైభవాన్ని పొందింది. ఇక కడగొట్టుదైన విశాల వ్రతారంభం చేసిన ఆదిగానే అమ్మవారి కరుణా ప్రసారం

ప్రారంభం అయి పోయింది. ఆమె భర్త వారం విడిచి వారంగా వ్యభిచారం, జూదం, మద్యపానం వంటి వ్యసనాలన్నిటినీ మానుకున్నాడు. తన భార్య పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధతో యథాపూర్వకంగా సుఖించసాగాడు. కాబట్టి స్త్రీలుగానీ, పురుషులుగానీ, ఆబాల గోపాలురు తనను పూజించినా సరే తక్షణమే కరుణించి, ఉద్ధరించే తల్లి వైభవ లక్ష్మి. ఈనాడు మనం చేసిన పూజల వలన ఆమె సంతుష్ఠురాలు అగుగాక. షీల, సుశీల, గుణశీల, విశాల ల కుటుంబాలను కాపాడినట్టే ఆతల్లి మనలను కూడా రక్షించు గాక. ఏవం శ్రీ వైభవ లక్ష్మీ వ్రత కథా సంపూర్ణం. కథానంతరం,పూజలోని అక్షతలను తలపై వేసుకోవాలి. వచ్చినవాళ్ళందరికీ "అకాలమృత్యుహరణం సర్వ వ్యాధి నివారణం. సర్వైశ్వర్య ప్రధమస్తిరం. శ్రీ వైభవ లక్ష్మీ పాదోదకం శుభం". అనే మంత్రంతో తీర్థం ఇచ్చి ప్రసాదాలు పంచిపెట్టాలి. ఆఖరున తాము తమ ఇంటివారితో కలిసి ముందుగా అమ్మవారి ప్రసాదం భుజించి అనంతరం భోజనాలను పూర్తిచేసుకోవాలి. శ్రద్ధా భక్తిలతో ఆచరిస్తే తక్షణమే మహిమ చూపే ఈ శ్రీ వైభవ లక్ష్మీ వ్రతాన్ని అందరూ ఆచరించి తరించగలరు గాక.

లక్ష్మీ అష్టకం

నమస్తేస్తు మహామాయే శ్రీపీఠే సురపూజితే, శంఖ చక్ర గదా హస్తే మహాలక్ష్మీ నమోస్తుతే.

నమస్తే గరుడారూఢే డోలాసుర భయంకరి! సర్వ పాపహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే.

సర్వజ్ఞే సర్వ వరదే సర్వ దుష్ట భయంకరి । సర్వ దుఃఖ హరే దేవి మహాలక్ష్మి నమోస్తుతే ॥

సిద్ధి బుద్ధి ప్రదే దేవి భుక్తి ముక్తి ప్రదాయిని, మంత్ర మూర్తే సదాదేవి మహాలక్ష్మీ నమోస్తుతే.

ఆద్యంత రహితే దేవి ఆదిశక్తి మహేశ్వరి, యోగజ్ఞే యోగ సంభూతే మహాలక్ష్మీ నమోస్తుతే.

స్థూల సూక్ష్మ మహరౌద్రే మహాశక్తి మహోదరే, మహా పాప హరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే.

పద్మాసన స్థితే దేవి పరబ్రహ్మ స్వరూపిణి, పరమేశి జగన్మాతః మహాలక్ష్మీ నమోస్తుతే.

శ్వేతాంబరధరే దేవి నానాలంకార భూషితే, జగత్ స్థితే జగన్మాతః మహాలక్ష్మీ నమోస్తుతే.

మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం యః పఠేద్ భక్తిమాన్ నరః । సర్వ సిద్ధి మవాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా.॥

ఏకకాలే పఠే న్నిత్యం మహాపాప వినాశనమ్, ద్వికాలం యః పఠేన్నిత్యం ధన ధాన్య సమన్వితః॥

త్రికాలం యః పఠేన్నిత్యం మహాశత్రువినాశనం । మహాలక్ష్మీర్ భవేన్నిత్యం ప్రసన్నా వరదా శుభా. ॥

ఇతి ఇంద్రకృత శ్రీమహాలక్ష్మ్యష్టకస్తవః సంపూర్ణః.

దేవి దేహి ధనం దేహి దేవి దేహి యశోమయి,

కీర్తిం దేహి సుఖం దేహి ప్రసీద హరివల్లభే.

శ్రీలక్ష్మీనారాయణ ప్రసాద సిద్ధి రస్తు.

మనోభీష్ట ఫల సిద్ధిరస్తు.

శ్రీ వైభవ లక్ష్మీ ప్రసాద సిద్ధి రస్తు.

భద్రం - శుభం - మంగళమ్.

ఆరతి నివ్వండి

తీర్థ, ప్రసాదాలను అందరికి పంచి మీరూ స్వీకరించండి.

వాయన దానం (చివరి శుక్రవారం)

దేవి దేహి పరం జ్ఞానం, దేహి పరం సుఖం
దానం దేహి, యశో దేహి, ప్రసీద హరివల్లభే

(అని పలిస్తూ ముత్తైదువులకు పసుపు, కుంకుమ, దక్షిణా సమేతంగా పుస్తకం కూడా పళ్ళెంలో పెట్టి దానం చేసిన సిరి సంపదలు చేకూరుతాయి.)

ఉద్యాపన

అక్షంతలు తీసుకోండి

ఓం యజ్ఞేన యజ్ఞ మయ జన్త దేవాః
తాని ధర్మాని ప్రథమాన్యాసన్
దే హ నాకమ్ మహిమానస్స చంతే
యత్ర పూర్వే సాద్యాసంధి దేవః

"ఓం" అని స్మరిస్తూ, చేతిలో అక్షింతలు తీసుకుని కలశం మీద వేస్తూ, అమ్మవారిని నమస్కరిస్తూ ఆ కలశాన్ని ఒకసారి పైకి ఎత్తి క్రింద పెట్టాలి.

ఓం శ్రీ వైభవలక్ష్మీ దేవ్యై నమః యథాస్థానం ప్రతిష్ఠాపయామి, శోభనార్థే క్షేమాయ పునరాగమనాయచ.

ఓం అచ్యుతాయ నమః, అనంతాయ నమః, గోవిందాయ నమః

ఓం అచ్యుతాయ నమః, అనంతాయ నమః, గోవిందాయ నమః

ఓం అచ్యుతాయ నమః, అనంతాయ నమః, గోవిందాయ నమః

3 సార్లు చేతిలో నీళ్ళు పోసుకుని, నాణెంను పెట్టుకుని, పళ్ళెంలో వదలాలి.

